


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం,22 ఏప్రిల్ 2025





కాకినాడ జిల్లా

కోనసీమ జిల్లా

తూర్పు గోదావరి జిల్లా

అల్లూరి సీతారామరాజు జిల్లా


## పిజి ఆర్ఎస్‌లో...

# అర్జీలు స్వీకరణ

- అర్జీలు పరిష్కారంలో అసంబద్ధ ఎండార్స్ మెంట్లు ఇవ్వవద్దు
- మిస్సింగ్ ఎంప్లాయీస్ వివరాలు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ 48 గంటల్లో పూర్తి చెయ్యాలి - కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అర్జుదారుల/దరఖాస్తుదారు యొక్క అర్జిల పరిష్కార విషయంలో కంటెంట్‌లకు సంబంధించి అసంబద్ధమైన ఎండార్స్ మెంట్లు ఇవ్వడం సరికాదని, బాధ్యతలని సక్రమంగా నిర్వహించినట్లు కాదని, అటువంటి ఎండార్స్మెంట్ జారీ చేసినట్లు గమనిస్తే సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.సోమవారం స్ధానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజి ఆర్ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది,అదేసమయంలో సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా అర్జీలు పరిష్కార విధానంపై ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సోమవారం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డీఆర్వోటి సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పి.భాగ్యలక్ష్మి,ఎమ్ఆర్ఆర్ ప్రేమ్‌కుమార్,డిఎల్‌డివోలు ఏ.స్లీవారెడ్డి ,పి.వీణాదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వస్తున్న అర్జీలను స్వీకరించడం,వాటికి తగిన విధంగా పరిష్కారం చూపాలని సూచించారు. కొన్ని అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి వాటి విషయంలో అసంబద్ధ ఎండార్స్ మెంట్లు ఇవ్వడం తమదృష్టికి వచ్చిందని తెలిపారు..అర్జీలను స్వీకరించడంవాటిపై తగినచర్యలు తీసుకోవాల్సింది గా సూచించారు. అంతే కానీ ఏదో ఒక సమాధానం ఇచ్చి పరిష్కారం చేసినట్లు కాదని తెలిపారు. ఇదే తీరు పునరావృత్తం అయితే వారి విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రీఓపెన్ అయిన అర్జిల విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వాస్తవాలను నిర్ధారించాలన్నారు.

**జిల్లాలో హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల డేటా..**పిజి ఆర్ఎస్‌లో వొచ్చిన కొన్ని అర్జీలు...రాజానగరం మండలానికి చెందిన ఎలుబండి రాజు, మా సర్వే నెంబర్ లో మాఎల్.పి నెంబర్‌లోనూ భూమీ హెచ్చు తగ్గులు సవరణ చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. రంగం పేటకు చెందిన బొంతు నాగమణి


- తరువాయి 2లో..




# పేదల ఆకలి తీర్చే క్యాంటీన్... అన్నా క్యాంటీన్

- జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ నిమ్మల

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పేదవారి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించడం పట్ల ప్రజల నుంచి ప్రశంసలను అందుకోవడం జరిగిందనీ జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డా నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నాం మునిసిపల్ కార్పొరేషన్ సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను మంత్రి సందర్శించారు.ఈసందర్భంగా మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన తొలి ఐదు సంతకాలలో ఒకటిగా రాష్ట్ర వ్యాప్తంగా 250 అన్నా క్యాంటీన్ తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. కేవలం 15 రూపాయలతో ఉదయం టిఫిన్, మధ్యాహ్నాం, రాత్రి భోజనం మూడు పూటల కడుపు నిండా భోజనం చేయడం జరుగుతోందనీ ప్రజలు చెప్పడం


- తరువాయి 2లో..




## ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో రైతాంగం సంతృప్తి


- ధాన్యం వివరాలు, రైతాంగం సమస్యలపై అన్నదాతలతో మంత్రి కందుల దుర్గేష్ ఆరా
- రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- ఆన్లైన్‌లో ధాన్యం కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ విధానం 7337359375 వాట్సాప్ నెంబర్
- చివరి బస్తా వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం - మంత్రి కందుల దుర్గేష్


2లో..


## మల్లం గ్రామంలో ఘటనను

# శాంతియుతంగా పరిష్కరించాం...

- గ్రామంలో ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారు
- ఈ ఘటనపై సోషల్ మీడియాలో ఎటువంటి తప్పుడు ప్రచారాలు చేయవద్దు
- జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం మండలం మల్లం గ్రామంలో..ఈనెల20వ తేదీన రెండు వర్గాల మధ్య జరిగినదురదృష్టకరసంఘటనకు సంబంధించి, ఇరువర్గాల పెద్దలతో శాంతి కమిటీని ఏర్పాటు చేసి సమస్యను శాంతి యుతంగా పరిష్కరించామని కాకినాడ జిల్లాకలెక్టర్ షన్మోహన్ సగిలి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు.ఈసమస్యకు సంబంధించిన పూర్వపరాలను పరిశీలించి, సాంకేతికంగా పరిష్కరించే నిమిత్తం కాకినాడ ఆర్డీఓ,తహసిల్దార్ పిఠాపురం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పిఠాపురం, ఎస్‌డబ్ల్యూఓ పిఠాపురం వారి ఆధ్వర్యంలో శాంతి కమిటీని ఇరు వర్గాల ప్రతినిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఒకవర్గం నుండి ఎస్సీ సామాజిక వర్గం నుండి ప్రతినిధులుగా దుర్గాడసత్తిబాబు(తండ్రి) అప్పారావు), 2.కాలదారి రాంబాబు (తండ్రి, అప్పారావు) 3.ఎద్దు సుబ్రమణ్యం (తండ్రి, వీరబ్బాయి) 4.అంగులూరి నూకరాజు(తండ్రి, సత్యం) 5.కడితి కృష్ణారావు (తండ్రి, స్వామి)6.దాట్ల సూరిబాబు (తండ్రి,చక్రం) ఉన్నారని, రెండో వర్గం తరపున కాపు సామాజిక వర్గ ప్రతి నిధులుగా...1.కుంపట్ల చెల్లారావు (తండ్రి, రాజారావు) 2.మలిరెడ్డి రామచంద్రారావు (తండ్రి, అప్పన్నదొర)3.రంగనాథం అప్పన్న (తండ్రి,లోవరాజు)4.కొప్పనవీర్రాజు(తండ్రి, వెంకటరమణ) 5. కొండపల్లి కొండారావు (తండ్రి, వీర్రాజు) 6.బుర్ర వీరేష్ బాబు (తండ్రి, రాంబాబు) సభ్యులుగా ఉన్నారని తెలిపారు.ఈ శాంతి కమిటీ తీసుకున్న నిర్ణయాలు తక్షణమే అమలులోకి వచ్చేందుకు ఇరు వర్గాల ప్రతినిధులు అంగీకరించారని, ఒక వర్గంపై విధించినసాంఘికబహిష్కరణను వెంటనే ఉపసంహరించాలని నిర్ణయించారని,ఇటువంటి చర్యలు


- తరువాయి 2లో..

# ఘనంగా జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర 25 వివాహ వార్షికోత్సవ వేడుకలు

– ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు





జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ మండపాక అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతుల 25వ రజితోత్సవ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం వారి కుమార్తె వరుపులసుమారిక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు నిర్వహించి దండలు,బంగారు ఉంగరాలు మార్పించి కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. నియోజకవర్గంలో ని ప్రముఖులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అప్పన్నదొర మాట్లాడుతూ మా రజితోత్సవ వివాహ వేడుక సందర్భంగా మా అభిమాన నాయకుడు మా గురువు దైవం జ్యోతుల నెహ్రూ మణి పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో రైతాంగం సంతృప్తి

మొదటిపేజి తరువాయి

పెరవలి,మేజర్‌న్యూస్ : ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో రైతాంగం సంతృప్తిని వ్యక్తం చేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు. ఏప్రిల్ 21వ తేదీ సోమవారం ఉదయం రాజమహేంద్రవరం నుండి నిడదవోలు నియోజకవర్గం కానూరువెళ్లే మార్గమధ్యంలో కాన్వాయ్ ఆపి స్థానిక రైతులతో స్వయంగా ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాలపై మంత్రిదుర్గేష్ ఆరాతీశారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తేవాలని మంత్రి దుర్గేష్ రైతులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతులసమయం వృథాకాకుండా వాట్సాప్ నెంబర్ 733735 9375ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమది రైతులకు మేలు చేసే ప్రభుత్వమని, చివరి బస్తా వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేబాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతూ అధైర్య పడవద్దని, ఆరుగాలం శ్రమించే ప్రతి రైతన్నకు కూట మి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు. స్వయంగా మంత్రి దుర్గేష్ కాన్వాయ్ ఆపి తమ దగ్గరకు వచ్చి ధాన్యం వివరాలను, రైతాంగం సమస్యలను ఆరా తీయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు.

# సామర్లకోటలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు



సామర్లకోట,మేజర్‌న్యూస్: లిరెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన కాకినాడ జిల్లా సామర్లకోట చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... సామర్లకోటలో గోడౌన్లలో పనిచేస్తున్న రాయవరం మండలం ఉలపల్లికి చెందిన రాయుడు దుర్గా ప్రసాద్ పని ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్నాడు. అతను సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ వద్దకు చేరుకునే సరికి కాకినాడ వైపు వెళ్తున్న దుర్గాడ చినబాబురాజు బైకును బలంగా ఢీకొనడంతో ఇద్దరూ కింద పడి పోయారు. ఈ సమయంలో అదే దారిలో వెళ్తున్న వ్యాన్ దుర్గా ప్రసాద్ ను ఢీకొని, సుమారు 20 అడుగుల మేర ఈడ్చుకొని పోయింది. దీంతో దుర్గా ప్రసాద్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ గరగరావు ఘటనా స్థలానికి చేరుకుని అదే వ్యాన్‌లో క్షతగాత్రుని కాకి నాడ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. స్థానికులు 108 కు సమాచారం అందించినప్పటికీ అంబులెన్సు ఎంతకీ రాకపోవడంతో చేసేది ఏమీ లేక ప్రమాదానికి కారణం అయిన వ్యానులోనే క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. సుమారు గంట గడిచినా అంబులెన్సు రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిఠాపురం పీజీఆర్ఎస్‌కు 80 అర్జీలు

– పాడా డైరెక్టర్ ఏ.చైత్ర వర్షిణి




పిఠాపురం,మేజర్‌న్యూస్ : పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 80 అర్జీలు వచ్చినవని పాడా డైరెక్టర్ ఏ. చైత్రవర్షిణి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ గ్రీవెన్స్ నందు ఏపిడి, డ్వామా, మున్సిపల్ కమీషనర్, పిఠాపురం, తహసిల్దార్, పిఠాపురం మరియు ఇతర మండల స్థాయి అధికారులు హాజరవ్వడం జరిగినదని, మొత్తం 80 అర్జీలు రాగా... ఇందులో రెవెన్యూ – 21, మునిసిపాలిటీ–31, పంచాయితీ రాజ్–9 ఇతరములు – 19 వచ్చినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా లక్ష్మీవెంకటేశ్వరస్వామి కళ్యాణం



ఆత్రేయపురం,మేజర్ న్యూస్ : ఆత్రేయపురం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి కళ్యాణం సోమవారం ఘనంగా జరిగింది. శ్రావణ నక్షత్ర సందర్భంగా దేవాలయంలో స్వామివారి కళ్యాణ అత్యంత వైభవంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలను సేకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ మేనేజర్ వినయ్ కుమార్ రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పిజి ఆర్ఎస్‌లో... అర్జీలు స్వీకరణ

మొదటిపేజి తరువాయి

తన భర్త చిన్న సత్యనారాయణ గత ఏడాది జూలై 6వ తేదీన మరణించారని, తనకు తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయలేదని అర్జీ అందజేశారు. నవంబర్ తర్వాత భర్తలు మరణించిన మహిళలకు వితంతువు పెన్షన్ మంజూరు చేశారని ఆమె తెలిపారు. ఏలేశ్వరం పట్టణానికి చెందిన దాడిశెట్టి వీరబాబు, గోకవరం మండలం గుమ్మళ్ల దొడ్డి గ్రామంలో అస్సాగో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎటువంటి అనుకుతులు లేవు ఈకంపెనీ వల్ల గ్రామ ప్రజలకు అనారోగ్యానికి గురవుతున్నారు. కావున పరిశీలించాలనిఅర్జీ సమర్పించు కున్నారు. రాజనగరం మండలం దివాను తెలుగు చెందిన ఎలుగుబంటి రాజు తన భూములకు చెందిన నాలుగు సర్వే నెంబరులో ఆమేరకు కొలతలు చేపట్టి వాస్తవంగా తనకు పూర్వీకుల నుంచి వచ్చిన స్థలం మేరకు కొలతలు నిర్ధారణ చేసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదనీ లేఖ రాసినట్లు తెలిపారు. ఆలేఖను అనుసరించి తమకు సంక్రమించిన మిగిలిన భూములు కూడా వేరే వారితో మార్పు చేసినట్లు తెలిపారు. గోపాల పురం మండలం గుడి గ్రామానికి చెందిన గుంటూరు రామకృష్ణ తమ గ్రామంలో ఆర్అండ్‌బికి చెందిన స్థలంలో దేవుని ఆలయం నిర్మిస్తున్నారని, అభ్యంతరం చెప్పిన అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని అర్జీఇవ్వడంజరిగింది. ఈ విషయమై గోపాలపురం తాహసిల్దారును తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.

# పేదల ఆకలి తీర్చే క్యాంటీన్... అన్నా క్యాంటీన్

మొదటిపేజి తరువాయి

జరిగిందని తెలిపారు. ఇంటిలో కంటే మెరుగ్గా రుచికరంగా, వేడి వేడిగా ఇక్కడ ఆహారం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వివిధ పనుల నిమిత్తం,ఆరోగ్య సమస్యల పరిష్కార కోసంఆసుపత్రులకు వొచ్చేవారు, చదువు కునే విద్యార్థులు పలువురు అన్నా క్యాంటీన్‌కు రావడం చూసామన్నారు. గత ప్రభుత్వ అధికారంలో 2019లో అన్న క్యాంటీన్లను రద్దు చేయడం దుర్మార్గమైన చర్యగా మంత్రి పేర్కొన్నారు. ఆనాడు పాలకొల్లులో అన్నా క్యాంటీన్లు మూసివేసిన రోజునే తాను తన సొంత డబ్బులతో అన్నా క్యాంటీన్లను నిర్మించామని తెలిపారు. అదేవిధంగా ఆదిరెడ్డి శ్రీనివాసు నేతృత్వంలో రాజమండ్రిలో కూడా అన్న క్యాంటీన్ నిర్వహించడం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు నిర్వహణ వల్ల ఆటో డ్రైవర్లు, కార్మికులు, విద్యార్థులు కేవలం ఐదు రూపాయలతో ఒక పూట ఆకలి తీర్చడం సాధ్యం అయిందనీ మంత్రి నిమ్మల రామా నాయుడు పేర్కొన్నారు. మంత్రి వెంట శాసనసభ్యులు శ్రీనివాస్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్లం గ్రామంలో ఘటనను శాంతియుతంగా పరిష్కరించాం...

మొదటిపేజి తరువాయి

ఇకపై ఎవరైనా చేపడితే, చట్టపరమైన చర్యలకు వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇరు వర్గాలు అంగీకరించాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ఇరువర్గాలకు సంబంధించిన ఎవరైనా తప్పుడు ప్రకటనలు లేదాతప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినచో,వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారని, గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ములవలె కలిసి ఉంటామని, ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కార్యాచరణ చేపడతామని ఇరు వర్గాల ప్రతినిధులు అధికారుల సమక్షంలో అంగీకరించారని, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు ఏర్పడినచో, శాంతి కమిటీ ద్వారా అధికారులసమక్షంలో చర్చలు జరిపి శాంతియుతంగా పరిష్కరించు కోవాలని నిర్ణయించబడిందన్నారు. గ్రామంలో ఇకపై ఎటువంటి సాంఘిక బహిష్కరణలు ఉండవని, ప్రజలందరూ సోదరభావంతో కలిసి జీవించాలన్న ఒప్పందం జరిగిందన్నారు.

పై నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎటువంటి సంఘటనలు జరిగినా, అధికారులు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సిఉంటుందని ఇరువర్గాల ప్రతినిధులు అంగీకరించారని, గ్రామంలో ఇరు వర్గాలు కలిసి మెలసి జీవిస్తున్నారని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# స్పోర్ట్స్‌లో గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహం



రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు విద్యతోపాటు స్పోర్ట్స్‌లోను ప్రోత్సాహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో కుస్తీ పోటీల్లో రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పీవో సింహాచలం అభినందించారు. గిరిజన సంక్షేమ పాఠశాల ముసురుమిల్లి, కె.ఎర్రంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన చోడి తబిత 30 కిలోలు విభాగంలో, కిరణ్ 42 కిలోల విభాగంలో, భువన్ కుమార్ 38 కిలోలు విభాగంలో జూన్ 12 నుండి 15వ తేదీ వరకు రాజస్థాన్‌లో జాతీయస్థాయిలో జరిగే కుస్తీ పోటీలలో గిరిజన పాఠశాలల బాలికలు ఎంపిక కావడం సంతోషకరమైన విషయమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు వివిధ రకాల ఆటల పోటీల్లో జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా గిరిజన క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాజమండ్రిలో ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో తుర్రం అస్మిత, చోడి సబిత, చోడి తబిత, కీర్తన, వీర ఆనందిత గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సర్టిఫికెట్లు, గోల్డ్ మెడల్స్ చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూ టీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఎపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, ఎస్.డి.సి.అంబేద్కర్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, సహాయ గిరిజన సంక్షేమశాఖ అధికారిణి రామ తులసి, ప్రధానోపాధ్యాయురాలు వై.లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ కె.పోతురాజు, పిఈటి దూడ సుగంధి, కోచ్ రత్నరాజు, ఆదివిష్ణు పాల్గొన్నారు.

డిఎస్సీ అభ్యర్థులకు నెట్ సౌకర్యం ..ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతీ యువకులు డీఎస్సీకి ప్రిపేర్ అయ్యేందుకు గ్రంథాలయాలలో నెట్వర్క్ సౌకర్యం, ప్రింటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సబ్జెక్టులలో బిఈడీ చేసిన అభ్యర్థులు, డీఎడ్ చేసిన అభ్యర్థులు డీఎస్సీకి ప్రిపేరయ్యే అభ్యర్థుల కొరకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గ్రంథాలయంలో నెట్వర్క్ సౌకర్యంతో పాటు ప్రింటర్లు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతీయువకులు డీఎస్సీలో ఎక్కువ టీచర్ పోస్టులు పొందే విధంగా గ్రంథాలయాలలో నెట్వర్క్ సౌకర్యం, అదేవిధంగా ప్రింటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, డిఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 30న చందనోత్సవ పూజ



కాకినాడ, మేజర్ న్యూస్ : అక్షయ తృతీయ సందర్భంగా ఈ నెల 30న స్థానిక గోదారి గుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో చందనోత్సవ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. ఆరోజు ఉదయం నిర్మల్యాభిషేకం అనంతరం శ్రీ రమా సహిత సత్యదేవ మరియు దాసాంజనేయ స్వామివార్లకు చందన లేపన అలంకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వివరించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనదలచినవారు 80740 53986 లో సంప్రదించవచ్చన్నారు. పూజా సమయములో వచ్చిన భక్తులకు స్వయంగా భగవంతునికి అర్పించిన చందనాన్ని ప్రసాదంగా ఇవ్వడం జరుగుతుందని, దానితోపాటు తీర్థము మరియు ప్రసాదం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విశేష కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం పి.గన్నవరంకు చెందిన కట్ట విజయకుమార్, శ్రీలత దంపతులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# కొత్తపల్లిలో ఉప్పెన మరియు పెద్ది మూవీ డైరెక్టర్ బుచ్చిబాబు సందడి



యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : కొత్తపల్లిలో ఉప్పెన మూవీ, త్వరలో రాబోతున్న రామ్ చరణ్ పెద్ది మూవీ డైరెక్టర్ సానా బుచ్చి బాబు సోమవారం సందడి చేశారు.11 నెలల క్రితం బుచ్చిబాబు తండ్రి వెంకట్రావు (పెదకాపు) మరణించారు. పెదకాపు సంవత్సరికం కార్యక్రమ నిమిత్తం హైదరాబాదు నుంచి బుచ్చిబాబు స్వగ్రామమైన కొత్తపల్లి విచ్చేశారు. పలువురు బంధువులు, స్నేహితులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం బుచ్చి బాబుతో పలువురు ఫోటోలు,సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. కొత్తపల్లికి చెందిన మణికంఠ క్యాటరింగ్ యాజమాని గంపల ఈశ్వరరావు మరియు సిబ్బందితో బుచ్చిబాబు కాసేపు సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు త్వరలో రానున్న రామ్ చరణ్ పెద్ది మూవీకోసంఅడిగి తెలుసుకున్నారు. ఇటీవల విడుదలైన పెద్ది మూవీ ఫస్ట్ షార్ట్ చాలా బాగుందని పలువురు బుచ్చిబాబును అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుండి ఇంటర్నేషనల్ స్థాయికి కొత్తపల్లి గ్రామాన్ని తీసుకువెళ్లినందుకు పలువురు బుచ్చిబాబుని అభినందించారు. వచ్చే ఏడాది రిలీజ్ కాబోతున్న పెద్ది సినిమా సూపర్ హిట్ అయ్యి మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని గ్రామస్తులు కోరారు.

# జాతీయస్థాయి రాష్ట్రస్థాయి క్రీడాకారులకు సత్కారం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సత్కరించారు. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతియ స్థాయి నెట్ బాల్, త్రోబాల్ పోటీలలోను రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ చూపించారు. సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల కమిటీ చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ మెర్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు ఘనంగా సత్కరించారు. పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు దాతలు విరాళాలతో సమకూర్చిన మొమెంటోలు, పతకాలు అందజేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లవరపు నాగరాజు, మెర్ల లక్ష్మీపతి, గోపా మనోహర్, ఎలిపే వీర్రాజు, రంకిరెడ్డి వినయ్ కుమార్, మెర్ల రామంజనేయులు, నాని మెర్ల సంజు, మెర్లర్ల సూరన్న, పాఠశాల హెచ్ఎం శ్రీహరి, పిఈటి శ్రీకాంత్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు గుర్తింపు శిబిరం





రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రంపచోడవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సోమవారం విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు గుర్తింపు శిబిరం ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో సుందం శ్రీనివాసు దొర తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సహాయ సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అలిమ్‌కో సంస్థ ద్వారా ఉపకరణాలు గుర్తింపు శిబిరం నిర్వహించారు. రంపచోడవరం డివిజన్ పరిధిలోని రంపచోడవరం మండలంలో- 66, దేవీపట్నం మండలంలో-82, గంగవరం మండలంలో-18 హాజరు కాగా స్కిల్ డెవలప్‌మెంట్ వారి ద్వారా 18 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వయసు ఉన్నవారిని వివిధ శిక్షణలకు ఆసక్తి ఉన్నవారు 45మందిని గుర్తించడం జరిగిందని ఎంపిడివో శ్రీనివాసు దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి, ఎంపిడివో సుందం శ్రీనివాసు దొర, ఎలిమ్‌కో డాక్టర్ సిబాషెస్ పట్నాయక్, విక్రమ్ మహారాణా, దివ్యాంగుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహారం సక్రమంగా ఇవ్వకపోవడం బాలల హక్కులు ఉల్లంఘనే!





**– జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలు అక్కిస**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆహార పదార్థాలు సక్రమంగా విద్యార్థులకు పెట్టకపోవటం అనేది తీవ్రబాలల హక్కుల ఉల్లంఘన పరిధిలోకి వస్తుందని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలు అక్కిస అన్నారు. రంపచోడవరంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల హాస్టల్‌లో విద్యార్థులకు ఆహారానికి సంబంధించి సరుకులు అక్రమంగా తరలించిన వసతి గృహాన్ని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలు అక్కిస సోమవారం తనిఖీ చేసారు. ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకుఇవ్వవలసిన ఆహారం మెనూ ప్రకారం ఇవ్వకుండా సరుకులు మిగిల్చుకొని అక్రమంగాఅర్ధరాత్రి వసతి గృహం నుండి వాహనంలో బయటకు పంపడానికి ప్రయత్నం చేస్తుండగా వాహనాన్ని ఆపారని ఆయన పేర్కొన్నారు.ఈ సంఘటన జరిగిన తర్వాత వసతి గృహాన్ని తనిఖీ చేసినట్టు బాలు అక్కిస తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, మాజీ తూర్పుగోదావరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా బాలు అక్కిస పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందులు, లోటుపాట్లు అడిగితెలుసుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార పదార్థాలు ఎన్ని గ్రాములు ఇవ్వాలనేది ఎక్కడా బోర్డులు ప్రదర్శించకపోవడం గమనించినట్టు తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఇవ్వవలసిన మొత్తం పరిమాణం ఇవ్వకుండా తగ్గించి, మిగిలిన వస్తువులను అక్రమంగా బయటకు తరలించి అమ్ముకోవడం జరుగుతుందని గమనించడం జరిగిందన్నారు. కాగా హాస్టల్లో విద్యార్థులకు హక్కుగా పెట్టవలసిన ఆహార పదార్థాలు సక్రమంగా పెట్టకుండా తీవ్ర బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలిందన్నారు. అలాగే నేషనల్ కమిషన్ ఫర్ ప్రొడక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి ఆదేశాలు ప్రకారం ప్రతి స్కూల్లోనూ, హాస్టల్లోనూ కంప్లైంట్ బాక్సులు పెట్టవలసి ఉందని, అది ఈ పాఠశాల హాస్టల్‌లో అమలు చేయలేదన్నారు. అలాగే విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్ లు లేవని, తనిఖీ చేసిన సమయంలో పండిన అరటి కాయలతో కూర వండడానికి వంట సిబ్బంది కోస్తున్నారని, ఈవిషయంపై ప్రశ్నించగా వారికి ఏమి ఇస్తే అవే, ఎంత ఇస్తే అవే వండుతాము కానీ తమకేమీ తెలియదని చెప్పారన్నారు. పాఠశాలలో విద్యార్థులు అటెండెన్స్ ఆధారంగా సరుకులు తూచి ఇచ్చే విధానాన్ని పాటించాలని, ఏ ఆహార పదార్థాలు ఎన్ని గ్రాములు ఇవ్వాలి, రోజు మెనూ అనేది గోడ మీద ప్రదర్శించాలన్నారు. ఆశ్రమ పాఠశాల, హాస్టల్‌లో లోపాలు గుర్తించడం జరిగిందని, ఈ విషయాలు ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని బాలు అక్కస పేర్కొన్నారు.

# వర్గీకరణను వ్యతిరేకిద్దాం.. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...

**– బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేసిన జేఏసీ నాయకులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పివి రావు 73వ జయంతి కార్యక్రమం సందర్భంగా...మాలల మహారణభేరి, వర్గీకరణను వ్యతిరేకిద్దాం.. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. నినాదంతో కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్లో వచ్చేనెల అనగా... 12 మే 2025 సాయంత్రం మూడు గంటలకు నిర్వహించబోయే బహిరంగ సభకు భారీగా తరలిరావాలని మాల సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మాల ఉప కులాల అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా మాల జేఏసీ నాయకులు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బి ఎస్పీ నాయకులు ఖండవల్లి లోవరాజు ఆధ్వర్యంలో కరపత్రాలను ప్రారంభించారు. భారీ ఎత్తున సభకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఎస్పీ నాయకులు ఖండవెల్లి లోవరాజు, మాల జేఏసీ నాయకులు పెదపాటి రాజేష్, పచ్చిమళ్ల అప్పలరాజు, ఇరుగుల పవన్, పెదపాటి రాజేష్, కూసి యేసు, దిమ్మల అప్పారావు, బులిపే రమణ, మాత నాగేశ్వరరావు, గుర్రాల యేసు రత్నం, పెదపాటి కృష్ణ, సాకా వినయ్, సారిక శ్రీధర్, బల్లా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి సుబ్రహ్మణ్యం కేసును సీట్‌కు అప్పగించాలి

**– విశ్రాంత డిజిపి ఏ.బి వెంకటేశ్వరరావు డిమాండ్**




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన కేసును సిట్ తో తిరిగి సమగ్ర విచారణ జరిపించాలని విశ్రాంత డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం పెదపూడి మండలం జిమామిడి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను కలసి ఆయన వివరాలు సేకరించారు. వారితో కలిసి కాకినాడ వచ్చి జిల్లా కలెక్టర్, జిల్లా కలిసి బాధిత కుటుంబానికి ఇంకా అందవలసిన ఆర్థిక సహాయం గూర్చి చర్చించారు. జిల్లా ఎస్పీని కలిసి కేసు పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ అప్పటి ఎస్.పి,ఇన్చార్జి, డి.ఎస్.పి రెగ్యులర్ డి.ఎస్.పి,మరియు టూ టౌన్, సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్లు సక్రమంగా కేసు విచారణ చేయిపట్టలేదని అప్పటి ఛార్జ్ సీటు చూస్తే తేటతెల్లమైందన్నారు. ఈ కేసును సిట్ కప్పగించి మొదటి నుంచి దర్యాప్తు చేసి దోషులను గుర్తించి అరెస్టు చెయ్యాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్, సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు వీధి సత్యనారాయణ, వీధి నూకరత్నం, తమ్ముడు వీధి నవీన్ కుమార్, ఆర్పిఐ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు, చైతన్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు కడలి సత్యమూర్తి, కడలి కిషోర్, శీను తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్.అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడుద్దాం

**– నూతన విగ్రహాల ఏర్పాటుకై భూమి పూజ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** సమాజంలో అసమానతలు రూపుమాపి, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంఘ సంస్కర్త, పూర్వ ఉప ప్రధాని,డా.బాబుజగజ్జీవన్‌రామ్‌లునేటితరానికి ఆదర్శనీయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం వెల్లగ్రామంలోని అరుంధతి పేటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇరువురి మహనీయుల విగ్రహాల నిర్మాణానికి సంబంధించి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహనీయులకు పుట్టింది పేరని, బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయులు ఏప్రిల్ లోనే జన్మించారని గుర్తు చేశారు. ఆ మహనీయులు చేసిన త్యాగాల వల్లే సమాజంలో వివక్ష, అసమానతలు నిర్మూలించబడ్డాయని అన్నారు.
ఆ మహనీయులను స్మరణకు తెచ్చుకుని వారి బాటలో సాగిపోవాలని సూచించారు. డాక్టర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల స్థాపనకు తన చేతుల మీదుగాభూమిపూజ చేయడం తన అదృష్టమన్నారు మంత్రి సుభాష్. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ఆకుల నారాయణరావు, ఎస్.ఎల్.టి. అధినేత దూడల శ్రీనివాస్, దడాల నాగభూషణం, ఏసుబాబు, ఆకుల సతీష్, కొమిరెడ్డి రాముడు, లంక మహేష్, సురేష్, పట్టాభి ఎన్డీఏ కూటమి నాయకులు, వెల్ల గ్రామ దళిత సంఘాల నేతలు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు పంపిణీ




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆదేశాల మేరకు ఇన్‌చార్జి ఇఓ & పిఆర్‌డి త్సలికి దొరబాబు ఆధ్వర్యంలో మండలంలోని కట్టమూరు గ్రామంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు పంపిణీకి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి తెలిపారు. దీనిలో భాగంగా పంచాయతీలో ఉన్న మూడు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను పరిశుభ్రం చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారం.. పోషక విలువలపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవాలలో భాగంగా సోమవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక అంబేద్కర్ కమ్యూనిటి హాల్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి పోషకాహారం వాటి యొక్క విలువలు నష్టపోకుండా తయారుచేయు విధానం ఆరోగ్య విషయంలో తీసుకోవాలసిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గర్భిణీ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం సమయం వరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. దీనిలో భాగంగా 10మంది గర్భిణీలకు ప్రజాప్రతినిధులు, ఐసిడిఎస్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎన్.ఉమాదేవి, టి.వి.రమ ణమ్మ, కె.చంద్రకళ, నిర్మల, ఎ.మంగ, సిహెచ్.వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రతి అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందాలి



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రతి అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారం ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిని బిఎల్ఎన్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ, ఆర్డీవో కే మాధవి, డిఆర్డిఏ డ్వామా పీడీలు, సాయినాథ్ జై చంద్ర గాంధీ, ఎస్ మధుసూదన్, ఎస్ డి సి కృష్ణమూర్తి లు ఫిర్యాదుదారుల నుండి సుమారుగా 266 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పరిష్కార విధానం స్థితిగతులపై సంతృప్తి స్థాయిలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా స్వీకరించడం జరుగు తోందన్నారు. ధరఖాస్తుదారుడితో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ సమస్యలను సావధానంగా విని అర్థం చేసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అధికారులు అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పేద ప్రజలు పిజిఆర్ఎస్లో తమ సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు సమర్పిస్తారని వాటిలో అర్హత కలిగిన ధరఖాస్తులకు అర్జీదారునికి సంతృప్తికరమైన రీతిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరాల వారి వద్ద నుండి అందిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని, అర్హత లేని దరఖాస్తులను తిప్పి పంపుతూ అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారునికి, సదరు ప్రజాప్రతినిధికి తెలియజేయాలన్నారు. రెవిన్యూ చట్టాలపై తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి ప్రజా సంతృప్తే కొలమానంగా పనిచేయాలని ఆదేశించారు. ఆర్డీవో కే.మాధవి ప్రసంగిస్తూ ప్రతి మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో అందిన అర్జీలను వెంటనే పీజీఆర్ఎస్ వెబ్సైట్లో ఆన్లైన్ చేస్తూ పరిష్కరించాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో నమోదవు తున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. అర్హతను పరిశించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్న తాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం జరుగు తుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. ఆన్లైన్ డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించుకోవాలని, ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా వ్యవహరించాలని యూబీఐ ప్రతినిధి కిరణ్ వెల్లడించారు. కేవైసీలు తప్పనిసరిగా బ్యాంకుకు వెళ్లి ఖాతా దారులు చేయించుకోవాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు తెలపాలన్నారు. బ్యాంకు లావా దేవీల పాస్వర్డ్, పిన్ నెంబర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి తెలియజేయ రాదన్నారు. జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచా లకులు వి.వి.వి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో డిఆర్ఓ రాజకుమారి ద్వారా ఆరుగురు చెవిటి మూగ దివ్యాంగులకు రూ.15వేలు విలువచేసే స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** వేసవి దృశ్య ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఈవోపీఆర్డి చంద్రశేఖర్ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలని, ఎక్కడైనా పైపులైన్లు రక్షిత మంచినీటి పథకాలు పాడైఉంటే తక్షణ మరమ్మత్తులు చేయించు కోవాలని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే కార్యాలయం దృష్టికి తీసుకురావాలన్నారు. పథకాలన్నిటిని విధిగా క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో రైతాంగం సంతృప్తి

- ధాన్యం వివరాలు, రైతాంగం సమస్యలపై అన్నదాతలతో మంత్రి కందుల దుర్గేష్ ఆరా
- రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- ఆన్లైన్‌లో ధాన్యం కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ విధానం 7337359375 వాట్సాప్ నెంబర్
- చివరి బస్తా వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం
- మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాల విషయంలో రైతాంగం సంతృప్తిని వ్యక్తం చేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం ఉదయం రాజమహేంద్రవరం నుండి నిడదవోలు నియోజకవర్గం కానూరు వెళ్లే మార్గమధ్యంలో కాన్వాయ్ ఆపి స్థానిక రైతులతో స్వయంగా ధాన్యం కొనుగోళ్లు, అమ్మకాలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తేవాలని మంత్రి దుర్గేష్ రైతులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృధా కాకుండా వాట్సాప్ నెంబర్ 7337359375 ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమది రైతులకు మేలు చేసే ప్రభుత్వమని, చివరి బస్తా వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని, ఆరుగాలం శ్రమించే ప్రతి రైతన్నకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు. స్వయంగా మంత్రి దుర్గేష్ కాన్వాయ్ ఆపి తమ దగ్గరకు వచ్చి ధాన్యం వివరాలను, రైతాంగం సమస్యలను ఆరా తీయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ శతక పుస్తక ఆవిష్కరణ మహోత్సవం




కాకినాడ, మేజర్ న్యూస్ : విశ్రాంత ఉద్యోగి అయిన నిడసనమెట్ల శేషగిరిరావు ఆయన ఉద్యోగ విరామ అనంతరం శ్రీ సీతారామ స్వామివారి మీద ఉన్న భక్తిశ్రద్ధలతో శ్రీ ప్రసన్నాంజనేయ శతక పుస్తకాన్ని రచించి సోమవారం ఒక కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ కడిమెల్ల వరప్రసాద్ చేతుల మీదగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వక్తలు నీట్టల వెంకట సత్యనారాయణమూర్తి, గోవింద రాజు వెంకట సూర్యనారాయణ శర్మ, కడిమెళ్ళ ప్రసాద్, తాతా భాస్కరరావు, కందుకూరి లక్ష్మి నరసింహ శాస్త్రి, చల్లా శ్రీనివాస నిరంజన్ మాట్లాడుతూ స్థానిక మల్లయ్య అగ్రహారంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి విశిష్టతను తెలియజేసే విధంగా ఈ పుస్తకంలో నిడసనమెట్ల శేషగిరిరావు ఎంతో శ్రమించి ఈ పుస్తకాన్ని రచించారని, దీనిని ప్రతిఒక్కరు చదివి ఆ ప్రసన్నాంజనే యస్వామి వారి ఆశీస్సులు పొందాలని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డాది గోపికృష్ణ, వేదుల శ్రీరామ శర్మ, పోసిన పెద్ది శతవధాని తదితరులు శేషగిరిరావు దంపతులను సత్కరించారు.

# ముంపు మండలాల్లో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ



**చింతూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్వాసితుల అధ్యయన కమిటీ చింతూరు డివిజన్లోని ముంపు మండలాల్లో సోమవారం పర్యటించి నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మార్టిన్ లూథర్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ టీ.కే.విశ్వేశ్వర రెడ్డి, ఎస్.బుల్లి బాబు, రామలక్ష్మి, పిసిసి డెలిగేట్ ఎండి హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ హనీఫ్ , షేక్ అహ్మద్ అలీ, కూనారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్‌లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన ఆదివాసి బిడ్డలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలం, పేగా పంచాయతీ, అల్లిగూడెం గ్రామానికి చెందినటువంటి మర్మం నాగేశ్వరావు-మంజుల దాంపతుల కుమారుడు మర్మం ప్రశాంత్ అల్లిగూడెం ఎంపీపీ స్కూల్లో చదువుకుంటూ, ఇటీవల జరిగిన ఏకలవ్య మోడల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో అల్లూరి జిల్లాలో మొదటి ర్యాంక్, రాష్ట్రంలో 6వ ర్యాంక్, 82/100 సాధించారు. ఇదే స్కూల్‌లో చదివిన ఇద్దరు విద్యార్థినులు వెట్టి ధన, పెనుబెల్లి శిరీష కూడా సీటు సాధించడం గమనార్హం. ఈ విద్యార్థులకు అల్లిగూడెం ఎంపీపీ స్కూల్ యాజమాన్యం, అల్లిగూడెం గ్రామస్తులు యూత్, సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సీలేరు నదిలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం





**- 24 గంటలైనా తెలియని ఆచూకీ**

**- ఆందోళనలో బంధువులు**

**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండలంలోని కల్లేరు గ్రామపంచాయతీ పరిధిలోని సీలేరు నది ప్రవాహంలో ఆదివారం పిక్నిక్‌కి వెళ్లి గల్లంతైన ఇద్దరు యువకులు దిలీప్, శ్రీనివాసుల మృతదేహాల కోసం అధికారులు ఎన్టీఆర్ ఎఫ్ బృందం సోమవారం వరకు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపట్టారు. 24 గంటలు కావస్తున్న మృతదేహాల ఆచూకీ మాత్రం దొరకలేదు. కడసారి చూపు కోసం కన్నవారు, బంధువులు, స్నేహితులు ఘటన స్థలం వద్దనే ఎదురుచూస్తున్నారు. సబ్ కలెక్టర్ పిఓఐటిడిఏ అపూర్వ భారత్, తాసిల్దార్ చిరంజీవి, ఎస్సై రమేష్, విఆర్ఓ, సిబ్బంది ఎప్పటికప్పుడు గాలింపు చర్యలను పరిశీలిస్తున్నారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ బాధితుల కోసం భోజన సదుపాయాన్ని కల్పించి మండుటెండలో ఇబ్బందులు పడుతున్న బంధువులకు త్రాగునీరు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయంత్రం వరకు జమాల్ ఖాన్ యువకుల మృతదేహాల కోసం అధికారులతో పాటుగా సహాయ చర్యల్లో పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి, 10 మంది అరెస్ట్

**- ఎస్సై నరసింహమూర్తి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి గ్రామ శివారున నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండిరూ 7830 నగదు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ నరసింహ మూర్తి తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి తమసబ్బందితో వెళ్లి పేకాట స్థావరం పై దాడి చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసామన్నారు. స్టేషన్ పరిధిలో ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

# ప్రశాంతంగా జరిగిన ఫిషర్మెన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ





**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ఈ నెల 23న జరగ బోయే ఫిషర్మెన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జగ్గంపేట మండలం కాట్రవల్లపల్లి గ్రామంలో నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. జిల్లా భాగంగా 29 నామినేషన్‌లో ఉండగా 29 కూడా సక్రమంగా ఉన్నాయని , వాటిలో 19 ఫైనల్ చేయడం జరిగిందని తుని ఫిషర్మేన్ డెవలప్మెంట్ అధికారి తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు మండలాల ఎస్ఐల తన సిబ్బందితో నామినేషన్ల వద్ద భారీ బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ సహాయంతో పర్యవేక్షణ చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఎక్కడైనా ఎలాంటి సమస్య ఏర్పడిన వెంటనే తమని సంప్రదించాలని సిఐ కోరారు.అదేవిదంగా గ్రామనాయకులు కమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కాట్రవుల పల్లి గ్రామంలో సొసైటీకి సంబంధించి లిమిటెడ్ నెంబర్ బి33కి ఎన్నికల నిమిత్తం నామినేషన్ ప్రక్రియ చేయడం జరిగిందని తెలిపారు.

# ‘అన్నా క్యాంటీన్’లు ఏర్పాటు చేయాలని వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :**రంపచోడవరం ఎస్టీఅసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రంపచోడవరం, చింతూరు డివిజన్ కేంద్రాల్లో అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజ్ఞప్తి చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను సోమవారం ఎమ్మెల్యే శిరీష దేవి మర్యాదపూర్వకంగా కలిసి, వినతిపత్రాలు అందజేశారు. అలాగే రంప చోడవరం నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యలు పరిష్కరించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రాజవొమ్మంగి మండలంలో కిర్రాబు ఆనకట్ట నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని, రంపచోడవరం మండల కేంద్రంలో, చింతూరు మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. దీనిపై మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. అలాగే పాడేరులో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 11 మండలాలలో శాంతి భద్రతలు విషయంపై మాట్లాడినట్టు ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు.

## ఎస్.సి. కార్పోరేషన్ ఋణ దరఖాస్తులకు ఆహ్వానం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎస్.సి.కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకములకు దరఖాస్తు చేసుకొనుటకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ https://apobhmms.apcfss.in నందు దరఖాస్తులు చేసుకొనుటకు ఏప్రియల్ 14 నుండి మే 10వ తేదీ వరకు అవకాశం ఉందని ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ తెలిపారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన లబ్దిదారుడు రాష్ట్రానికి చెంది వుండాలి అని తెలిపారు. లబ్దిదా రుల వయో పరిమితి 21 నుంచి 50 ఏళ్ళు కాగా దారిద్ర్య రేఖకు దిగువున (బిపియల్) కేటగిరికి చెందినవారు అర్హులు అని తెలిపారు. కులధృవీకరణ పొంది స్వయం ఉపాధి పథకం ద్వారా రవాణా రంగానికి చెందిన లబ్దిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ / బి.ఫార్మసీ / ఎం.ఫార్మసీ ఉండాలన్నారు. ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డు, కులం ఆదాయ ధృవీకరణ పత్రం, రవాణాకు సంబందించి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి అని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులు ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడీఓకు అందించాలని తెలిపారు.

## వృత్తి విద్య కోర్సు ఇంటెన్షిప్ సర్టిఫికెట్లు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి విద్యార్థుల లకు ఏప్రిల్ 21వ తేదీ సోమవారం వృత్తివిద్య కోర్సులో ఇంటర్షిప్ సర్టిఫికెట్లు అందజేశారు. వృత్తి విద్య కోర్సుఇంటర్నషిప్ కార్యక్రమం 10 రోజులు పాటు వివిధ రంగాలలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో అర్హత పొందిన వారికి కానూరు సర్పంచ్ బావన మధు పూర్ణచందు చేతుల మీదుగా ఇంటర్షిప్ కోర్స్ కంప్లీట్ సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలా లక్ష్మీ సీతయ్య నాయుడు,బూరుగుపల్లిరాజు, కేసనపల్లిమంగన్న, ప్రధానోపాధ్యాయులు చోడపునీడి రామాంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి కుటుంబం ఆత్మహత్యాయత్నం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** నిద్ర మాత్రలు మింగి ఆత్మ హత్య యత్నానికి ప్రయత్నించిన వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, భర్త సుబ్రహ్మణ్యం,కొడుకు శ్రీకాంత్ ఆర్థిక ఇబ్బందులు కారణంగానే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్టు సమాచారం. పెద్దాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైస్ చైర్మన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజులు పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కనకాల దంపతులను కాకినాడ ఆసుపత్రికి తరలించారు. పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు, సిఐ విజయ శంకర్, ఎస్సై వి మౌనికల ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేపట్టండి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజిలలో ప్రవేశానికి మే 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండ్లను కోరారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 4వ తేదీన నిర్వహించ నున్న నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు ఈ పరీక్షల నోడల్ అధికారి కాకినాడ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శేఖర్ తో కలిసి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, సమన్వయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంక్రట్రావు మాట్లాడుతూ మే 4వ తేదీ మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకూ నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాలలో ఓఎంఆర్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన చీఫ్ సూపరింటెండెంట్లను కోరారు. అన్ని కేంద్రాలకు కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా ఉండాని, కేంద్రాలన్నిటిలో సిసి కెమేరాలతో నిశిత పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కేంద్రాలన్నిటిలో త్రాగునీరు, ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు లేకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షల నిర్వహణకు రిగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపద్యం కలిగిన వారేవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ కోరారు.

# దోమల మందు పిచికారి చేయించుకోండి

## - డా. ఉదయ్ కుమార్ రెడ్డి

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రమైన తులసి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వైజిపాకల ఐఆర్ఎస్ ఎసిఎం 5% స్ప్రేయింగ్ జరిపించడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డా. ఉదయ్ కుమార్ రెడ్డి దోమల మందు పిచికారి గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దోమల మందు పిచికారి ప్రతి ఇంటిలో జరిగే విధంగా చూసుకోవాలని, ఇంటి లోపల బయట మూల మూలల పిచ్చికారి చేయించుకోవాలని గ్రామస్తులను కోరారు. దోమలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, చుట్టూ పరిసరాలలో వ్యర్థ పదార్థాలు లేకుండా పాత టైర్లు నీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ నీరు లేకుండా కూలర్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి గుంటలు లేకుండా, దోమలు రాకుండా దోమతెరలు వాడాలి అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు.

ప్రతి ఒక్కరు జ్వరాలతో బాధపడుతూ చలిగా ఉన్నా, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ఉన్నా అటువంటివారిని వెంటనే దగ్గరలో ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్‌కిగాని లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకిగాని తీసుకువెళ్లాలని గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ



దోమల మందు పిచికారిలో డాక్టర్ ఎస్.ఉదయ్ కుమార్ రెడ్డి, సిహెచ్. ముక్తేశ్వరరావు హెచ్ఈఓ కె.గంగరాజు, హెల్త్ సూపర్వైజర్స్ కె.జయ, ఏఎన్ఎం వెంకటేశ్వరి, పి.భూచ్చయ్య. బి.అంజి, ఆర్.ధర్మేంద్ర, ఆశాలు పాల్గొనడం జరిగింది.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చండి



## - యుటిఎఫ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో వనమాడి కొండబాబు పిలుపు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్.టి.ఆర్.నగర్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మునిసిపల్ పాఠశాల ఆవాసంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ప్రతీ ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లితండ్రులకు విజ్ఞప్తి చేశారు.

అమ్మకు వందనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు, కంప్యూటర్ విద్య, వ్యాయామ విద్య, మంచి యూనిఫామ్, షూస్, బ్యాగ్‌తో పాటు నోట్ బుక్స్ ఇస్తున్నామని, తమ పార్టీ తెచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలల్ని ఎంతో అభివృద్ధి చేసామని, విద్యార్థులకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, కొత్త మెనూతో మంచి మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో అందించ నున్నామని, శిక్షణ ఉపాధ్యాయులు వున్నారని, ఇంకా ఉపాధ్యాయుల్ని డిఎస్సీ ద్వారా నియమిస్తున్నామని, ప్రజలు నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఎమ్మెల్యే సమక్షంలో సోమవారం సుమారు 20మంది విద్యార్థులను చేర్పించారు.

ఎంఈవోలు కె.వి.వి.సత్యనారాయణ, చెవ్వూరి రవి మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడానికి తాము భరోసా ఇస్తున్నామని, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని విద్యాశాఖ తరపున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు కె.సింహాద్రి, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు సిహెచ్.వి.రమణ, బి.రవి శ్రీనివాస్, సిహెచ్ వరహాల బాబు, వజ్రపు మహేష్, వాడపర్తి శ్రీనివాస్, పి.కృష్ణంరాజు, పి.రాజుబాబు, కె.సుబ్బారావు తదితర యుటిఎఫ్ నాయకులు సుమారు 50మంది ఉపాధ్యాయులు పాల్గొనగా, స్థానిక టీడీపీ ఇంచార్జులు దుర్గా ప్రసాద్, జాన్ వెస్లీతోపాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభు త్వం కట్టుబడి ఉంది

## - సంయుక్త కలెక్టర్ ఎస్ చిన్న రాముడు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా పలు కార్యక్రమాలను వారిసంక్షేమానికి అమలు చేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజి ఆర్ఎస్ సమావేశ మందిరం లో విభిన్న ప్రతిభావంతురాలు అయిన మల్లిం వెంకటేశ్వరికి ఉమా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా రూ.8,500 విలువ చేసే వీల్ కుర్చీ పంపిణీ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్‌చిన్నరాముడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా జేసీ చిన్న రాముడు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల స్వతంత్రతను, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి విద్యను అభ్యసించేందుకు, వారి కాళ్ళపై వారు ఆర్థికంగా నిలబడడం కోసం ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉప కరణాల పంపిణీ ద్వారా వారికి అవసరమైన సహాయక పరికరాలను అందించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టీ సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# అమీనాబాద్‌లో సైబర్ నేరాలు, కొత్త మోటార్ చట్టంపై పోలీసులు అవగాహన సదస్సు

## - ఎస్సై చిన్న బాబు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సోమవారం జడ్డంగి పోలీసులు సైబర్ నేరాలు, కొత్త మోటార్ చట్టం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఫోన్ ద్వారా వచ్చిన ఓటీపీ, కేవైసీ, క్యూ ఆర్ కోడ్లు ఎవరికి సెండ్ చేయవద్దనిఅలానే కొత్తగా వస్తున్న సైబర్ నేరాలపై ఎస్ ఐ చిన్న బాబు అవగాహన కల్పించారు. కొత్త మోటార్ చట్టం నిబంధనలు, నిబంధనలు పాటించని వ్యక్తి చెల్లించవలసిన జర్మానాలు వివరించారు. అలానే యువత చెడు వ్యసనాలుకు దూరంగా ఉండాలని గంజాయి పండించడం, ట్రాన్స్పోర్టేషన్ చేయడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాలకు పాల్పడిజీవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. ముఖ్యంగా యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు.

# భరతమాత పూజ& గీత ఆశ్రమం ప్రథమ వార్షికోత్సవానికి హాజరైన జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఆనపరాజుపేట బలిరెడ్డి కృష్ణార్జున గురువు ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి కుమార్ పంతులు సారధ్యంలో భరతమాత పూజ మరియు గీత ఆశ్రమం ప్రథమ వార్షికోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమల్ల నాగేశ్వరరావు, సింగులూరి రామ్ దీపు, గంధం శ్రీను, బలిరెడ్డి గణేష్, సిద్ధ సతీష్, బలిరెడ్డి లోవగంగరాజు, బోగథీ గంగారావు, పొంతపల్లి రామయ్య, పాతాళ అప్పన్న మల్లేపల్లి గ్రామపెద్దలు అధిక సంఖ్య లో పాల్గొనటం జరిగింది.

# అన్నిటినీ పవన్ కళ్యాణ్‌కు ఆపాదించడం సరికాదు...

- మల్లం గ్రామంలో విద్యుత్ షాక్‌తో చనిపోయింది మా జన సైనికుడే
- అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటాం
- కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా ఎవరు వ్యాఖ్యానించవద్దు
- పిఠాపురం జనసేన ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, కౌడా చైర్మన్ తుమ్మల బాబు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలో జరిగే ప్రతి విషయాన్ని పవన్ కళ్యాణ్‌కు ఆపాదించడం సరికాదని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షులు కౌడా చైర్మన్ తుమ్మల బాబు అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో... సోమవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిఠాపురం మండలం మల్లం గ్రామంలో జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని, విద్యుత్ షాక్ తో చనిపోయిన పల్లపు సురేష్ అనే వ్యక్తి మా జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న జనసైనికుడేనని, ఆ కుటుంబానికి అన్ని విధాల న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడడం సరికాదని, కొంతమంది వ్యక్తులు లేనిపోని అపోహలు సృష్టిస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తున్నారని, గ్రామంలో ఇరు వర్గాల పెద్దలతో చర్చించి శాంతి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో శాంతి కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు గ్రామం అంతా కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారని, ఇప్పటికే గ్రామంలో జిల్లా స్థాయి అధికారులు పోలీసులు ఇరు వర్గాల పెద్దలతోనూ చర్చించడం జరిగిందన్నారు. సామాజిక వర్గ సాంఘిక బహిష్కరణ అన్న పదమే అక్కడ వారికి సరిగా తెలియదని, ఒక వ్యక్తి చనిపోయిన ఘటన జరిగిన నేపథ్యంలో... టీ టిఫిన్ షాపులు మరియు ఇతర షాపుల వద్ద వ్యక్తులు భయపడి ఇవ్వను అని ఉంటారు తప్ప మరి ఏమి బహిష్కరణ లాంటివి కాదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు ఇతర పదవులలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దళితులకు పెద్ద పేట వేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

పిఠాపురం నియోజకవర్గంలో ఏం జరిగినా... పవన్ కళ్యాణ్ ఇలాఖా, పవన్ కళ్యాణ్ నియోజకవర్గం అంటూ... మీడియాలో సైతం పలు వార్తలు కథనాలు వస్తున్నాయని, మీడియా కూడా కొంత సమయమనం పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామంలో జరిగిన బహిష్కరణ అంశానికి జనసేన పార్టీకి అసలు ఎటువంటి సంబంధం లేదని, ఎవరో కావాలని కొంతమంది వ్యక్తులు జనసేన పార్టీకి ఈ విషయాన్ని ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీకు ఎటువంటి వస్తువులు అమ్మకూడదని మా పెద్దలు నిర్ణయించారని కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయని, ఆపెద్దలు ఎవరో కూడా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కులాలని కలిపే ఆలోచనతో ఉన్న పవన్ కళ్యాణ్ లాంటి నాయకులకు కుల గర్షణలకు సంబంధించిన ఘటన ఆపాదించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో... పిఠాపురం జనసేన నాయకులు బి ఎన్ రాజు, దానం లాజర్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్ మరియు ఇతర నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మెయిన్ రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా జగ్గంపేట సిఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ యొక్క తనిఖీలను పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ హరి రాజు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారందరినీ పోలీసులు నిలుపుదల చేశారు. హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను, ఆవశ్యకతను వివరిస్తూ పెద్దాపురం డిఎస్పి ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ డిఎస్పీ జీవన,జగ్గంపేట సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టీ.రఘునాథరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకుడు సాయిరామ్ మృతి

## - ఎమ్మెల్యే బండారు ఘన నివాళులు



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘ నాయకుడు నిమ్మకాయలసాయిరావ్(56)సోమవారం ఉదయం రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన రావులపాలెం మండలం గోపాలపురం గ్రామపంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1991లో ఆలమూరు పంచాయతీ రికార్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేపట్టిన ఈయన బిల్లు కలెక్టరుగా, జూనియర్ అసిస్టెంట్ గా, కార్యదర్శిగా ఎదుగుతూ గ్రేడ్-1 కార్యదర్శి స్థాయికి చేరుకున్నారు. పెదపళ్ల గ్రామానికి చెందిన సాయిరామ్ ఆలమూరు, చొప్పెల్ల, ఊబలంక, వెదిరేశ్వరం, గోపాలపురం, రావులపాడు తదితర గ్రామపంచాయతీలలో పనిచేస్తూ అందరి మన్నలను అందుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ఎందరో ఉద్యోగులకు అండదండగా ఉన్నారు.

ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోదరుడు బ్రహ్మాజీ కపిలేశ్వరం మండలం తాతపూడి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అలాగే సాయిరామ్ తండ్రి పట్టాభిరామయ్య పంచాయతీ ఉద్యోగ సంఘ నాయకులుగా విశేష సేవలు అందించారు. సంగిత వెంకటరెడ్డి మంత్రిగా పనిచేసినప్పుడు ఆయన వద్ద స్థానిక పీఏగా పట్టాభిరామయ్య ఉంటూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి విశేష కృషి చేసేవారు.

**-ఎమ్మెల్యే బండారు ఘన నివాళులు...**

ఆలమూరులో సాయిరామ్ ఇంటి వద్ద ఆయన భౌతికకాయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండేసాయిరామ్‌మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు. అలాగే సాయిరామ్ మృతదేహాన్ని ఇన్చార్జ్ డి ఎల్ పి ఓ ఏ.రాజు, రావులపాలెం ఎంపీడీవో ఇ.మహేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సాయిరామ్ మరణ వార్త తెలియగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి వేలాదిగా పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు,బంధుమిత్రులు తరలి వచ్చారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ విలపించారు. ఆలమూరు మండలంలోనే గాక కొత్తపేట నియోజక వర్గంలో సాయిరామ్ మృతి వార్త అందరినీ కలించివేసింది. నియోజకవర్గ కూటమి నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చినట్లు ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఏఓ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హెచ్ డబ్ల్యూఓ అబ్బులు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.65 వేలు విరాళం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానంలో స్వామి వారి అన్నదాన పథకానికి పెద్దాపురం మండలం, గుడివాడ గ్రామానికి చెందిన ఎన్.పవన్ కుమార్ రూ.65,054/- లు విరాళాన్ని అందజేశారని, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు దాతకు వేద ఆశీర్వచనాలు, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# జిజిహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం మధ్యాహ్నం ఐసోలేషన్ వార్డును పరిశీలించిన, అనంతరం మాతా శిశు సంరక్షణ వార్డు, క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు పురోగతి పై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్ లక్ష్మీ సూర్య ప్రభను వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఐసోలేషన్ వార్డును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ వార్డు ను తగిన వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేసుకోవాలని కోరారు.. ఇప్పటికే మాతా శిశు ఆరోగ్య బ్లాక్ అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గత సమావేశంలో స్పష్టం చేశామన్నారు. 15 రోజుల్లో ఎమ్ సి హెచ్ బ్లాక్ ద్వారా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ బోధన ఆసుపత్రి కి అనుసంధానంగా క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా ప్రజలకి అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రోగులకి అందచేస్తున్న వివిధ రకాల వైద్య సేవలు, మానవ వనరులు వివరాలు తెలుసుకోవడం జరిగింది. వైద్యులు, సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని కోరారు.